PRAJA SANKALPAM శుక్రవారం, 30 అక్టోబరు 2026 మారో ప్రజా సంకల్పం 2

కుట్రలు.. అరాచకాలతో ప్రజాస్వామ్యం ఖూనీ

'సర్' కార్యక్రమంలోనూ అక్రమాలు

ఏ ఎన్నికలు వచ్చినా టీడీపీ కూటమి పతనం ఖాయం అని తెలిశాక, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-సర్) అడ్డు పెట్టుకొని కుట్రలు చేస్తున్నారు. వైయస్సార్సీపీకి సానుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే కార్యక్రమాలు, ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్యుమరేషన్ ఫామ్స్ ఓటర్లకు ఇవ్వకుండానే ఇచ్చేసినట్టుగా రాసుకోమని ఏకంగా చంద్రబాబే ఆర్డీఓలకు వీడియో కాల్‌లో ఆదేశాలు ఇచ్చారు. అంటే ఫామ్స్ ఓటర్లు ఇవ్వలేదని చెప్పి వైఎస్సార్ సీపీ సానుకూల ఓటర్లను తొలగించే కార్యక్రమం చేశారు.

ఓట్లు తొలగిస్తే పేదవాళ్లు బతికేది ఎలా?

స్వార్థ రాజకీయాల కోసం అనాలోచితంగా పేదవాడి ఓటును తొలగించేస్తే రేపు వాళ్లకు స్కీమ్స్ ఎలా వస్తాయి? వాళ్లు ఏ రాష్ట్రం వారో తెలియకుండా పౌరసత్వం కూడా లేకుండా చేసే కార్యక్రమం చేశారు. ఎవరైనా గానీ, ఓటర్‌ను ఓటర్‌గానే పరిగణించాలి. టీడీపీ కూటమికి ఓటు వేస్తాడా, వేయడా అనేది చంద్రబాబుకు సంబంధించిన అంశం కాదు. వాళ్లకు చేతనైతే మంచి చేసి మనసు గెలుచుకొని ఓటు వేయించుకోవాలి కానీ.. తమకు ఓటు వేయరని గ్రహించి ఓటర్ లిస్ట్‌లో నుంచి వాళ్ల పేర్లే తీసేస్తే.. రేపు వాళ్లకు సంక్షేమ పథకాలు ఎలా వస్తాయి..? వాళ్లు ఏ రాష్ట్రానికి సంబంధించిన ఓటర్లు.? ఏ దేశానికి సంబంధించిన ప్రజలు అవుతారు..? ఇలా చేయడం ధర్మమేనా..? నెల్లూరు మున్సిపల్ కమిషనర్ 'సర్' కార్యక్రమంలో స్థానిక ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ)హోదాలో ఉన్నాడు. డైరెక్ట్‌గా మంత్రి నారాయణ, ఆ అధికారితో మాట్లాడిన ఆడియో ఒకటి బయటికి వచ్చింది. అందులో ఓట్లను ఎలా తొలగించాలి?, టీడీపీ యాప్‌ను ఎలా వాడాలో వారు చర్చించుకుంటున్నారు. అలా నేరుగా మంత్రులు అధికారులతో మాట్లాడి ఓట్ల తొలగింపుపై ఆదేశాలిస్తున్నారు. టీడీపీ యాప్ వాడకం, టీడీపీ ఓటర్లను నమోదు చేయించడం, వాళ్లకు వ్యతిరేకంగా ఓట్లు వేస్తారనుకునే వాళ్ల ఓట్లను తీసేయించడం చేస్తున్నారు. ఇలా అధికారులు దగ్గరుండి ఇన్ని దుర్మార్గాలు చేస్తుంటే ఈ వ్యవస్థలు ఎలా బాగు పడతాయి?



కడపలో గాంధీనగర్ నామినేషన్ కేంద్రం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, మద్దతుదారులపై కట్టెలతో దాడి చేస్తున్న టీడీపీ గూండాలు

చంద్రబాబు, ఆయన గ్యాంగ్ కలిసి ఈ స్థానిక ఎన్నికల్లో చేసిన 10 కుట్రలు ఇలా ఉన్నాయి.

కేస్ స్టడీ - 1

కడప జిల్లాలో అరాచకం

వైయస్సార్ కడప జిల్లాలో 423 ఎంపీటీసీ స్థానాలకు గాను 358 స్థానాలు..39 జెడ్పీటీసీ స్థానాలకు గాను 23 ఏకగ్రీవం చేసుకున్నారు. కడప కార్పొరేషన్ లో 66 డివిజన్లకు 51 డివిజన్లు, రాజంపేట మున్సిపాలిటీలో 32 వార్డులకు 15, ప్రొద్దుటూరులో 52 స్థానాలకు గాను 52, పులివెందులలో 40 స్థానాలకు 20, బద్వేలులో 40 స్థానాలకు గాను 39, కమలాపురంలో 23 స్థానాలకు గాను 23, ఎర్రగుంట్లలో 28 స్థానాలకు గాను 27, మైదుకూరులో 32 స్థానాలకు గాను 4 స్థానాలను అడ్డదారిలో కూటమి ఏకగ్రీవం చేసుకుంది. నామినేషన్ దశ నుంచి ఏకగ్రీవం వరకు జరిగిన రాక్షసకాండ ఇది.

1. పోటీకి ముందే బెదిరింపులు- ముందస్తు అరెస్టులు

ఉదాహరణ: ఎర్రగుంట్లలో మున్సిపల్ అభ్యర్థుల ఇళ్ల వద్ద బెదిరింపులు- అక్టోబర్ 16

ఎర్రగుంట్ల మున్సిపల్ అభ్యర్థి సిద్దయ్యతోపాటు ఇతర అభ్యర్థుల ఇళ్లకు వెళ్లి, భూపేష్‌రెడ్డిని కలిసిన తర్వాతే నామినేషన్లు వేయాలంటూ ఆయన వర్గీయులు ఒత్తిడి చేశారు. నామినేషన్ కేంద్రాలకు వస్తే దాడి చేస్తామని బెదిరించారు.

ఉదాహరణ: నామినేషన్లకు ముందు అరెస్టులు- అక్టోబర్ 20–21

చక్రాయపేటమండలంలోశ్రీను,బ్రహ్మానందరెడ్డి, ప్రతాప్, సభాపతి, హరి, భాస్కర్‌నాయక్‌లను అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నారు. మరుసటి రోజు మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, లోహాద శేషారెడ్డి, మేడిశెట్టి వెంకటసుబ్బయ్య, రాంబాబును కూడా తీసుకెళ్లారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్లలో పాల్గొనకుండా అడ్డుకునేందుకే ఈ అరెస్టులు చేశారు.

అభ్యర్థులనే అదుపులోకి తీసుకున్న పోలీసులు- అక్టోబర్ 21

కొండాపురం జెడ్పీటీసీ అభ్యర్థి శివారెడ్డిని అరెస్టు చేసి తాళ్లప్రొద్దుటూరు స్టేషన్‌కు తరలించారు. ప్రొద్దుటూరు మండలం కల్లూరు ఎంపీటీసీ అభ్యర్థి నాగేంద్రరెడ్డిని కూడా అదుపులోకి తీసుకుని నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారు.

2. అభ్యర్థులకు అండగా వెళ్లే నాయకుల గృహనిర్బంధం

ఉదాహరణ: ఇందిరమ్మ, రామసుబ్బారెడ్డిని అడ్డుకోవడం - అక్టోబర్ 18

జమ్మలమడుగు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి బయలుదేరిన పొన్నపురెడ్డి ఇందిరమ్మను గుండ్లకుంటలో పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఇంటిని చుట్టుముట్టి బయటకు వెళ్లనివ్వలేదు. నామినేషన్ వేసేందుకు కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అనుమతించలేదు.

ఉదాహరణ: ప్రొద్దుటూరులో రాచమల్లు వరుస నిర్బంధం - అక్టోబర్ 21–23

ఎంపీటీసీ నామినేషన్ల సమయంలో అభ్యర్థులకు తోడుగా వెళ్లాల్సిన నాయకులనునిలువరించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని వరుసగా మూడు రోజులు గృహనిర్బంధం చేశారు. ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌ను కూడా నిర్బంధించారు.

ఉదాహరణ: కడప పార్టీ కార్యాలయంలో నాయకుల అరెస్టులు - అక్టోబర్ 22

జెడ్పీటీసీ అభ్యర్థులకు అండగా ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, అంజాద్‌బాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, నరేన్‌రెడ్డి తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అవినాష్‌రెడ్డిని పులివెందులకు, ఇతర నాయకులను అట్లూరు స్టేషన్‌కు తరలించారు.



కడపలో టీడీపీ గూండాలు కత్తులతో పొడవడంతో రక్తమోడుతున్న మాజీ కార్పొరేటర్ కుమారుడు మురాద్



రాజంపేట నామినేషన్ కేంద్రం వద్ద వైఎస్సార్సీపీ అభ్యర్థి సంబంధీకున్ని కట్టెలతో చితకబాదుతున్న టీడీపీ మూకలు